




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఫిబ్రవరి 23, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

- తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్
- నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల



## ఆ సదస్సు టర్నింగ్ పాయింట్

- ఏఐ రంగంలో భారత్ అద్భుత విజయాలు
- వాటిని చూసి అధినేతలు ఆశ్చర్యపోయారు
- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ



2లో



## స్నేహితుడే సూత్రధారి!

- రచయిత బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసును ఛేదించిన పోలీసులు
- ఆర్థిక వివాదాలతో స్నేహితుడే కిరాయి ఇచ్చి హత్య చేయించినట్టు నిర్ధారణ
- ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంతో కారును పాలేరు జలాశయంలోకి తోసివేత
- ప్రధాన నిందితుడైన స్నేహితుడితో పాటు ముగ్గురు కిరాయి హంతకుల అరెస్ట్

2లో

## ఏపీలో భారత్‌నెట్ విస్తరణ

- ఏపీలో భారత్‌నెట్ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం
- ప్రాజెక్టు అమలుకు రూ. 2,432 కోట్లు విడుదల చేయనున్న కేంద్రం
- సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు
- రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు
- ఏపీ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (APBIL) ఆధ్వర్యంలో పనులు




ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్ట్ (ABP)ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు ఇరు ప్రభుత్వాల మధ్య ఒక ముఖ్యమైన సహకార ఒప్పందం (MoC) కుదిరింది.

- మిగతా 2వ పేజీలో



2లో

## జమ్మూలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు టెర్రరిస్టులు హతం

జమ్మూకశ్మీర్‌లోని కిష్వార్త జిల్లాలోని మారుమూల ప్రాంతంలో భద్రతా బలగాలకు తీవ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. సైన్యం జరిపిన కౌంటర్ టెర్రర్ ఆపరేషన్‌లో ముగ్గుర ఉగ్రవాదులు హతమయినట్లు తెలుస్తోంది. జమ్మూలోని. మృతిచెందిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థతో సంబంధం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే మృతిచెందిన ఉగ్రవాదుల నుండి ఏకే-47 రైఫిల్స్‌తో పాటు మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.



ఉద్రిక్తంగా

## 'చలో కామారెడ్డి'

- రాంచందర్‌రావును అరెస్టు చేస్తున్న పోలీసులు
- బీజేపీ ముఖ్యనేతల ఇళ్ల వద్ద పోలీసుల మోహరింపు
- రాంచందర్‌రావు అరెస్టు... బొల్లారం పీఎస్‌కు తరలింపు
- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల హౌస్ అరెస్టు
- పోలీసులు, ప్రభుత్వ వైఖరిపై కమలనాథుల ఆగ్రహం

## లొంగిపోయిన దేవ్‌జీ!

- రాజిరెడ్డి సహా 16 మందితో కలిసి ఆయుధాలు వీడిన మావో అగ్రనేత
- కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఐబీ పోలీసుల ఎదుట లొంగుబాటు
- దీనిపై తమకు సమాచారం ఉందన్న ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం
- ఇంకా ధ్రువీకరించని తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు..
- కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ లక్ష్యం ఇక నెరవేరినట్లేనని చర్చ





కోరుట్ల: మావోయిస్టు పార్టీ అగ్రనేత, నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత ఆ పార్టీకి నాయకత్వం వహిస్తున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ ఎట్టకేలకు అజ్ఞాతం వీడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఐబీ పోలీసుల ఎదుట లొంగిపోయారని విశ్వసనీయ సమాచారం. ఆయనతోపాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ సహా 16 మంది సహచరులు లొంగిపోయినట్లు తెలిసింది.


వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో పని చేయడానికి ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం... ప్రజా సమస్యలను వార్తలుగా మలిచే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి వార్త మిర్రర్ మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల వారిగా విలేకరులుగా పని చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విలేకరులుగా మీ ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించండి... ప్రజా సమస్యల పరిష్కారానికై బాధ్యతా గలిగిన జర్నలిస్టులుగా కృషి చేయండి

::: వివరాల కోసం సంప్రదించండి

గణేష్ సాగర్ నెట్వర్క్ ఇంచార్జ్ 9908710655



## శ్రీ రేణుక ఎల్లమ్మ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

**డా, ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రాన్ని అందించిన యాదవ సంఘం నాయకులు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

బొమ్మలరామారం మండల కేంద్రంలో మార్చి 9న సోమవారం రోజున జరగబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ- భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రాన్ని అందించిన బొమ్మలరామారం మండల యాదవ సంఘం నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్, యాదవ సంఘం నాయకులు



## సందర్శకులను ఆకట్టుకుంటున్న ఖాదీ చేనేత ఉత్పత్తులు....


హైటెక్ సీటీ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న ఖాదీ మహోత్సవ 2026 లో ఏర్పాటు చేసిన ఖాదీ , చేనేత ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవీ ఆదివారం రుచిక కథక్ డాన్స్ అకాడమీ , జపాన్ లో ఉన్న సంస్థ నుండి జపనీస్ కళాకారులను నారా జపాన్ హబ్ వారు కథక్ ప్రదర్శన ఏర్పాటు చేసారు. నళిని తోష్నివాల్ , నాయకో ఇవాసకి, మన నాకత , యోషిమి కావకామి ,రీ నాగై , అమీషా తోష్నివాల్ ,పాల్గొన్నారు. పార్కుకి స్కూల్ అఫ్ డాన్స్ డాక్టర్ సాయి జీవన గారి శిష్య బృంద కథక్ నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. తుమ్రి, తీన్తాల్, పుష్పాంజలి, గణేష్ వందన, శివపంచాక్షరీ స్తోత్రం, శివ తాండవం, అష్టపది, అంశాలను ప్రియా, చంద్రలేఖ, శాన్వి, అలేఖ్య, అక్షిత, మానస, సిరి, అక్షత, జీవన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## సోమేశ్వరాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవానికి డా,ర్యాకల కు ఆహ్వానం

**ఆహ్వాన పత్రాన్ని అందించిన ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరిలో వచ్చేనెల 8-3 -2026 ఆదివారం నాడు శ్రీశ్రీశ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించి, ఆహ్వాన పత్రాన్ని అందించిన ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, మాజీ ఆలయ చైర్మన్ దేవరకొండ నరసింహ చారి తదితరులు ఆహ్వానం అందించారు



## పంచమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 22 ఆదివారం (భానువాసరే) ఫాల్గుణ మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. తదనంతరం శ్రీ సాయి జ్ఞాన యజ్ఞం ట్రస్ట్ విజయవాడ తిరు సాయి రచించింన నాలో.. మహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేసారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, చైర్మన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, గిరి నాగభూషణం, సహాయ కోశాధికారి గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్, పెద్ది శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్, ఎలిమిళ్ల సత్యనారాయణ, రాజేష్, సిరిపురం గోపి, లక్ష్మణ్, మురళి, కిరణ్, రవి, మోహనరెడ్డి, అనూష, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో టైగర్స్ కుంగ్-ఫు , కరాటే అకాడమీ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**నేటి సమాజంలో పిల్లలు శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా బలంగా ఉండాలి**

**కుంగ్ -ఫు సాధనతో దృఢత్వం, ఆత్మరక్షణలో నైపుణ్యం సాధిస్తారు- మాస్టర్ శ్రీనివాస్**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి




హయత్‌నగర్ రాజప్ప నగర్‌లోని విశ్వకవి స్కూల్ గ్రౌండ్‌లో టైగర్స్ కుంగ్-ఫు అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అకాడమీ ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 మంది విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో భాగంగా ఇద్దరు విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కే. కార్తికేయ మరియు కే. రాధాకృష్ణ బ్లాక్ బెల్ట్‌ను అర్హతతో సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అకాడమీ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ సాయి ప్రసాద్ గారు హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో పిల్లలు ముందుకు రావడం గర్వకారణమని వారు తెలిపారు.ఈ సందర్భంగా ,మాట్లాడుతూ, నేటి వేగవంతమైన సమాజంలో పిల్లలు శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా బలంగా ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు కుంగ్-ఫు వంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పొందడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు స్వీయ నియంత్రణ పెరుగుతాయని ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు మొబైల్ ఫోన్లు, టీవీలకు పరిమితమై శారీరక చురుకుదనం కోల్పోతున్నారని, అలాంటి సమయంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షణ వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. కుంగ్-ఫు సాధన ద్వారా శరీర దృఢత్వం, గుండె ధైర్యం పెరగడంతో పాటు ఆత్మరక్షణలో నైపుణ్యం సాధించవచ్చని వివరించారు.అలాగే బాలికలు, బాలురకు ఆత్మరక్షణ ఎంతో అవసరమని, కుంగ్-ఫు శిక్షణ ద్వారా ఎలాంటి ఆపద వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందని తెలిపారు. ఈ తరహా బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమాలు పిల్లల్లో లక్ష్య సాధనపై ఆసక్తిని పెంచి, కష్టపడి సాధించిన విజయానికి గుర్తుగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని మరియు ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అతిథులు అలాగే మాస్టర్ మునుకుంట్ల శివ గౌడ్ నీ అభినందించారు.

## అజిత్- లలిత దిద్వానీయాల 50వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా

**కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నప్రసాద వితరణ**

**అనాధ పిల్లల ఆకలి తీర్చడం మాకు భగవంతుడు కల్పించిన వరం - కపిల్ కుమార్ అగర్వాల్**



వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అజిత్ దిద్వానియా మరియు లలితా దిద్వానియాల 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అనాథ పిల్లలకు హాస్టల్‌లో అల్పాహారం ఏర్పాటు చేశారు, సంస్థ అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ పిల్లలకు సేవ చేసే అవకాశం మాకు మా సంస్థ ప్రతినిధులకు ఆ దేవుడు మాకు ఇచ్చిన వరంగా భావిస్తాము అని అన్నారు సమాజంలో మాకు ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి



కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, సభ్యులు సిద్ధార్థ్ పాల్చమ్, పాకా సతీష్ యాదవ్, సునీల్ దారాడే, కుశాల్ గుప్తా ఈ ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వైభవంగా నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సౌజన్యంతో మహా అన్నదానం, రథోత్సవం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. యాచమనేని గంగారావు--రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువమిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా సేవలందించిన వారందరికీ గ్రామ పాలకవర్గం తరపున, గ్రామ ప్రజల తరపున సర్పంచ్ గుర్రం మహేందర్--భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, నాయకులు జక్కుల చంద్రశేఖర్, జక్కుల సాగర్, ఏనుగు ముత్యం రెడ్డి నలువాల రాము కృతజ్ఞతలు తెలిపారు.




## దక్షిణ భారత యాదవ ప్లీనరీ విజయవంతం చేయాలి...

**చట్ట సభల్లో యాదవులకు రిజర్వేషన్స్ కల్పించాలి...**

**యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్...**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వం లో హైదరాబాద్ లో ఈనెల-28 న జరిగే దక్షిణ భారత యాదవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం రాయికల్ ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం ద్వారానే యాదవులకు, బిసి లకు గుర్తింపు లభిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు, బి.సిలకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని అన్నారు. తెలంగాణ లో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల, మేకల, పశువుల కాపరులకు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. హక్కుల సాధనకై ఉద్యమించాలని ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈనెల-28 హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ భారత దేశ యాదవ ప్లీనరి కి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని, ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమం లో



యాదవహక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, యూత్ రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్ యాదవ్, జక్కుల స్వామి యాదవ్, కాశవేని రమేష్ యాదవ్, గంగాధర్ యాదవ్, రెడ్డి యాదవ్, వేల్పుల రాజ గంగారాం యాదవ్, పీలి మల్లేషం యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న తాట్లవాయి సర్పంచ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం పంచాయతీ ఎన్నికల్లో పెండ్లి చేసుకునే ప్రతి ఆడ బిడ్డకు 5016/- రూపాయలు కానుకగా ఇస్తా అని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఆదివారం రోజు తాట్లవాయి గ్రామానికి చెందిన సట్టాజీ సుజాత- తిరుపతి ల కుమార్తె సౌమ్య వివాహం నిర్మల్ జిల్లా కనకాపుర్ గ్రామంలోని కె ఎన్ ఆర్ గార్డెన్ లో జరగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి. 5016/- రూపాయలు కనుకగ ఇవ్వడం జరిగింది..ఇట్టి విషయం పై గ్రామస్థులు సర్పంచ్ ఆకుల మల్లేశం పై హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి సురేందర్ నాయక్, ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, మాజీ సర్పంచ్ కోసరి మహేష్, వార్డుమెంబర్ నుతికట్ల వెంకటీ, రాకేష్, శశికుమార్ పాల్గొన్నారు...




## మైతాపూర్ లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో శ్రీ పావని ఆసుపత్రి జగిత్యాల వారిచే ఉచిత వైద్య శిబిరం డా.శ్రీకాంత్ రెడ్డి యం డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా 200 మంది ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరం ను వినియోగించుకున్నారు. వారికి ఉచితంగా బిపి షుగర్ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, వార్డ్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, దివాకర్, పరమేష్, లక్ష్మి, లత, ప్రమీల, లక్ష్మణ్, గ్రామీణ వైద్యులు లింగారెడ్డి, సమీర్, రామకృష్ణ, ఆసుపత్రి మేనేజ్మెంట్ వొల్లాల జలంధర్, బురుగు ప్రభాకర్, సిబ్బంది నరేష్, లహరి, వనజ, మనీషా, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొల్లకేతమ్మ మల్లన్న జాతర



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామం బీర్పూర్ మండలం రంగాసాగర్, కండ్లపెల్లి, మంగెల గ్రామాల మధ్యగల శ్రీ గొల్లకేతమ్మ మల్లన్న జాతర, లగ్న పట్నం ఘనంగా జరిగాయి. భక్తులు మొదటిరోజు అధిక సంఖ్యలో మల్లన్న బోనాలు తీశారు. సోమవారం జోగు తిరుగుటు, మంగళవారం రోజున , నాగవెల్లి పట్నం అగ్ని గుండాలు ఉంటాయి అని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో నాలుగు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు....



## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

హైదరాబాదులో శనివారం నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ 2025 కిక్ బాక్సింగ్ పోటీలలో మన జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణశీ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పాయింట్ ఫైట్ విభాగంలో పొడగంటి కృష్ణ గోల్డ్ మెడల్ సాధించి 20000 రూపాయలు రివార్డు అందుకోవడం జరిగింది. ఇందులో ఆర్ అక్షయ్ సిల్వర్ మెడల్ సాధించి 15000 రివార్డ్ అందుకోవడం జరిగింది . ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతి రావు, ప్రిన్సిపల్ జూపల్లి వేణుగోపాల్ రావు, కోచ్ డి సంతోష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## మృతి చెందిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన కట్ట గంగన్న ఇటీవల ఆనారోగ్యంతో సౌదీలో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న అల్లీపూర్ గ్రామానికి చెందిన సౌదీ సంఘం మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.136830/- సేకరించిన నగదును మృతుని భార్య సప్న పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ లో అందుబాటులో ఉన్న సౌదీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి బాలుడు మృతి



దేవరకొండ ఫిబ్రవరి 22 వార్త మిర్రర్::దేవరకొండ పట్టణంలోని ముదిగొండ రోడ్ లో తండ్రి ఇరిగి శంకర్ తో కలిసి ఆదివారం నాడు వాకింగ్ కు వెల్లిన శంకర్ కుమారుడు ఎరిగి అన్మోల్ ( 11) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. తనతో పాటే వచ్చిన కుమారుడు కనిపించకపోవడంతో వెతక సాగాడు బావిలో పడినట్టుగా గుర్తించి కేకలు వేయడంతో సమీప వ్యక్తులు తో వెతకగా బావిలో పడిన చిన్నారిని ఫైర్ అధికారులతో బయటికి తీయడంతో అప్పటికే మృతి చెందాడు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కొడుకు మృతితో తల్లిదండ్రులు విలపిస్తూ రోదనలు కంటతడి పట్టించాయి.



## కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కు ఘనంగా సన్మానించిన కాలనీవాసులు..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

చౌటుప్పల్ మున్సిపల్ 13వార్డు కౌన్సిలర్ గా బత్తుల వాణి విప్లవ్ కుమార్ గౌడ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కౌన్సిలర్ గెలుపొం దడం జరిగింది. ఈ సందర్భంగా 13వ వార్డు కాలనీవాసులు, శ్రీకృష్ణ నగర్ కాలనీవాసులు, బత్తుల వాణి విప్లవ్ గార్లను ఘనంగా సన్మానించడం జరిగింది. జ్ఞాపకార్థంగా కౌన్సిలర్ బత్తుల వాణి కి శ్రీకృష్ణుని చిత్రపటాని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల వాణి మాట్లాడుతూ శ్రీకృష్ణ నగర్, కంచరకుంట్ల కాలనీ, రామ్ నగర్ కాలనీ లో చాలా సమస్యలు ఉన్నాయి. పురపాలక చైర్మన్ దృష్టికి తీసుకుపోయి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాలనీలు మరింత అభివృద్ధి పథంలో నడతానని అన్నారు. కాలనీవాసులందరూ మమ్మల్ని ఘనంగా సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి,మహేందర్ రెడ్డి,చెవగొని వెంకటేష్ గౌడ్,వర్గాల కుమార్ గౌడ్, మార్గం నరసింహ యాదవ్, గుయ్యని జంగయ్య, మాల శివ సాయి రెడ్డి ఎంటర్ రమేష్,సభావతి, నాగేష్ నేత చందు నాయక్, మహిళలు,మేరెడ్డి,కృ ష్ణవేణి,వనం వెంకటేష,కాలనీవాసులు అందరూ పాల్గొనడం జరిగింది...

# దేవుడి సన్నిధిలోనే దౌర్జన్యం ! పసిబిడ్డతో ఉన్న తల్లి పై దాడి

- దైవ దర్శనానికి అడ్డొచ్చిన కుల
- భక్తి కోసం వెళితే బలి అయినా పసిబిడ్డ
- కుమ్మెర జాతరలో రెడ్డిల ఆదిపత్యం
- దాడి పై ఆగ్రహించిన బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, రజక సంఘం నాయకులు





కల్వకుర్తి, ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం కుమ్మెర గ్రామంలో జరిగే జాతర లో దైవ దర్శనానికి వెళ్లిన చంద్రకళ (రజక) మహిళ పై జరిగిన దాడి వివిధ ప్రాంతంలో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఈ ఘటనను నిరసిస్తూ బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ, రజక సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.వారు మాట్లాడుతూ..జాతర వంటి పవిత్ర సందర్భంలో కూడా కొందరు ఆధిపత్య వర్గాల వారు కులవివక్ష ధోరణితో ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.దర్శనానికి వెళ్లిన రజక మహిళను అడ్డుకోవడంతో పాటు, ఆమె చేతిలో 2 నెలల పసిబిడ్డ ఉన్నప్పటికీ మానవత్వం లేకుండా కాళ్లతో తన్ని దుర్భాషలాడడం ఈ ఘటన మహిళా గౌరవానికి, మానవత్వానికి మచ్చగా నిలిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. “దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా గ్రామీణ ప్రాంతాల్లో కులహంకార దోరణి ఇంకా పూర్తిగా పోలేదని, జాతరలో దర్శనానికి వెళ్లిన మహిళను కేవలం ఆమె సామాజిక వర్గం కారణంగా అడ్డుకోవడం రాజ్యాంగ విలువలకు విరుద్ధం 2 నెలల పసిపాపను చేతిలో పట్టుకున్న తల్లిని కాళ్లతో తన్నడం అమానుషం మాత్రమే కాదు, మానవత్వానికి అవమానం” అని అన్నారు.గ్రామాల్లో కొందరు ప్రభావశీల వర్గాలు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ సామాన్య ప్రజలను హేళన చేయడం, తక్కువగా చూడడం ఆపాలని వారి హెచ్చరించారు. ఈ ఘటన పై వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఇక పై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతరల సమయంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేల అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ దాడికి పాల్పడిన వారి పైన కఠినంగా శిక్షించాలని కోరారు.

# మినీ ట్యాంక్ బండ్ పై “ప్రాజెక్ట్ అమృత్’

**’శ్రీ సద్గురు మాతా సుదీక్ష జి ఆదేశాల మేరకు**

**మద్దుల చెరువు దగ్గర శుభ్రం చేసిన సంత్ నిరంకారి మిషన్.**








కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 22.

సద్గురు బాబా హారదేవ్ సింగ్ జి మహరాజ్ జయంతిని పురస్కరించుకుని కోరుట్ల పట్టణం లోని మద్దుల చెరువు దగ్గర నిరంకారి భక్తులు చెరువులో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు హారదేవ్ సింగ్ జీ జీవిత కాలంలో ఇచ్చిన స్ఫూర్తితో నే ఈ కార్యక్రమాన్ని చేశామన్నారు . స్వచ్ఛ జల స్వచ్ఛ మనసు అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో జలాశయాన్ని శుభ్రం చేయటమే తమ లక్ష్యమని అన్నారు. కోరుట్ల శ్రీ సంత్ నిరంకారి మిషన్ బ్రాంచ్ 1257 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమన్నీ నిర్వహించారు ఇందులో నిరంకారి సేవదల్ సభ్యులు మరియు ముఖి జీ పాల్గొన్నారు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?





రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.